# నేటి నలుడు

## 1

"వాళ్ళకాలంలో జూదమాడి, సర్వస్వం కోల్పోయి అడవుల పాలయేవాళ్ళు. ఈ కాలంలో అనేకరకాలుగా ఒక్క దెబ్బతో సర్వస్వం కోల్పోయే అవకాశమున్నది. జీవితమేఒక జూదంలాంటిది. చలనచిత్రనిర్మాతఅయి బికారిఅయిన వారున్నారు. యెన్నికలకు వెచ్చించి నిలబడి ధరావతుగూడా దక్కని వారున్నారు. వ్యాపారంలోని కిటుకులు తెలియకుండా వ్యాపారంలోకిదిగి దివాలా తీసిన వారున్నారు. స్కీములోపట్టుబడిమొత్తం కోల్పోయిన వారున్నారు. గ్రహచారం బాగాలేకపోతే యేది చేయబోయినా కలిసిరాదు. ఇవాళ నలమహారాజుంటే రెస్టారెంట్ రన్ చేసేవాడేమో, వంట బాగావచ్చునట, "సూపర్ భోజనశాల" అని పెట్టేవాడేమో ! " అలావాగుతున్నాడు శశిధర్. అతనికివుద్యోగమూ లభించలేదు. రిసెర్చి చేదామంటే వుపకార వేతనమూ శాంక్షన్ కాలేదు. పాన్‌షాప్ పెడదామనుకున్నాడుగానీ నామోషీగా తోచింది. పెట్టుబడి పెట్టాలి. గట్టి శిఫారస్‌అన్నా తెచ్చుకోవాలి. స్వంతఘోష వెల్లడించాడు మిత్రుడి ముందు. సముద్రఘోషల్లె వున్నదచ్చం. మౌనంగా ఉండి మిత్రునిఘోష వింటున్న మిత్రుడు ప్రకాష్‌రావు విషాదంగా నవ్వాడు.

"రోలువచ్చి మద్దెలతో మొరపెట్టుకున్నదట. 'నన్నెప్పుడూ విశ్రాంతిలేకుండా దంచుతూనేవుంటారు. అదిబాగుందా' దానికి మద్దెల, " నీవంతమటుకు అదృష్టవంతురాలివేనోయీ! నిన్ను ఒకవేపునే బాధిస్తారు, నన్ను రెండువేపులా బాదుతారు.

నే నెవరితో చెప్పుకోవాలి? అన్నదిట. అలాగా మిత్రమా! నీకు అండ దండవున్నది. నాకు మానాన్న పెళ్లొకటిచేసి, భార్యను అంటగట్టి, చేతులు దులుపుకుని స్వర్గానికెళ్లాడు. నేనునాకే బరువై, యితరులకూ గుదిబండలాగావుండి, దాయాది, అప్ప చెల్లెళ్లచాటున కాలంగడుపుతుంటే, నన్ను అంటిపెట్టుకు తిరుగు తుంది నాభార్య. ఇంటర్వ్యూకెళ్లాలన్నా డబ్బులేదుగానీ భార్యా కూడావస్తానంటుంది. అప్పుడే ఓకూనా, మరోగురుజూ గ్రిహశాంతి చేయాలేమో దారీతెన్నూ కానరావటంలేదు. ఇసు కలో గీతలు గీస్తూ, సముద్రుని చూస్తూ, వేరుశనగ పప్పులమ్మే వారినీ, వారి దీపాలని చూస్తున్నాడు ప్రకాశరావు.

మీనాన్న కట్టినయిల్లు పెద్దదేనే. నీవంతుభాగం అమ్మితే యిప్పటి ధరలప్రకారం కనీసం లక్షన్నా వస్తుంది. మీనాన్న పోయాడుగా. ఇంకాయేం సమిష్టి కుటుంబం, భాగాలువంచు కోరూ? ఆ లక్షతో యేదన్నా బిజినెస్ పెట్టచ్చు. "అన్నాడు శశిధర్. తడియిసుకలో పిచ్చుకగూళ్లు కడుతున్నాడు.

"అదే పతకమైతే అమ్ముకు ఐతకనా ? అన్నాడట. ఆడ పిల్లల పెళ్లికి అప్పు చేశాడట మానాన్న, అది తీర్చాలి యెలా? తీర్చినవాడు భాగాలు పంచాలి. ఆయిల్లు భాగాలు చేసేందుకు అనువుగా లేదు. దొడ్డివేపస్థలం అమ్ముదామంటే, ఫలవృక్షాలూ జీడిచెట్లూ, తీగలూ, పొదలూ, పుట్టలూ, చిన్నసైజు అడవి లాగా వుంటుంది. తమయిల్లు యెలా వీలుగాలేదో యిసుకలో బొమ్మగీసాడు ప్రకాశరావు.

పప్పులమ్మటానికి వచ్చిన అబ్బాయి ఆగాడు వాకిటవద్ద. వాడి దీపం వెలుగులో, తారకల వెలుగులో శశిధర్ ప్రకాశ రావుగీసిన చిత్రం చూశాడు.

నీ భార్యకి వాళ్లవాళ్లిచ్చిన పొలంమీద ఐవేజురాదూ? అదివ్వమను. "తాను డబ్బులాగే మార్గాలు వెతకగలనని గర్వ పడ్డాడు శశిధర్.

" ఆ ఆదాయంతోనే దమయంతి నెట్టుకొస్తున్నది, గుట్టు గా, పిల్లల్నీ నన్నూ పోషిస్తూ గుడ్డా గుడుసూ చూస్తున్నది. అందులోమళ్లా తిరకాస్తున్నది. మా మామగారిది స్వంతవ్యవ సాయం, సమిష్టి వ్యవసాయం, పంటలు పండాలి. ధాన్యానికి మంచిధర పలకాలి. కుప్పలు కొట్టాక, వెళ్తుంది, వాళ్లకుసాయ పడుతూ చాకిరీచేసి, మెప్పించి, తనవంతు ధాన్యం అమ్మించి డబ్బు తెచ్చుకుంటుంది దమయంతి. ఊరగాయలూ, అప్ప డాలూ, వడియాలూ, వరుగులూ తయారుచేసి, మెప్పించి వాళ్లనాన్నకిచ్చి తనకోసమూ తెచ్చుకుంటుంది. గొడ్లకుగొడ్డు చాకిరీచేసి, నెయ్యి పట్టుకొస్తుంది. నావల్లకాదబ్బా శశీ! నాకా గొడ్లను చూస్తేనే భయం. పాలుతీయటంరాదు, పొదుగుమీద చేయిపడగానే వెనకకాలితో తన్నుతుంది. దమయంతి ఆవు వెనకకాళ్లకి బంధంవేసి అలాగ్గా పాలుతీస్తుంది. నాలుగావులు నాలుగు గేదెలు, గొడ్లపాక చిమ్ముతుంది. తాటిచీపిరి పొట్టిగా వుంటుంది. నడ్డివంచి చిమ్మాలి. రాత్రిళ్ళుగూడాలేచి గొడ్లకు గడ్డివేస్తుంది. నాకు మెళుకువేరాదు. ఆవుకు పాలుతీస్తున్నట్లు యిసుకలో బొమ్మ వేశాడు ప్రకాశరావు.

శశిధర్ బొమ్మ చూస్తూనే వున్నాడు.

"బాగాగీశావు సూర్యం, చిత్రసీమలోకెళ్ళి వాల్‌పోష్టర్స్ గీసేపని చేయచ్చునీవు. రాజధాని పోదాంరా, కూచునితింటే కొండలు కరుగుతాయట. శశిధర్‌లేచాడు.

"రామశాస్త్రి నడిగి, గ్రహచారమెట్లా వున్నదో తెలుసుకుంటే బాగుంటుందేమో. " తానూలేచి చేతులూ చొక్కా ధోవతీ దులుపుకున్నాడు సూర్యప్రకాశరావు. పవ్వులమ్మే అబ్బాయీ ఆ చిత్రం చూశాడు.

" అటువంటి పిచ్చిపనే, సోమరులు చేసే ఆలోచనలే చేయద్దు అని వివేకానందస్వామి అన్నారు. మనకు నక్షత్రాలూ గ్రహ గతీచూసి పనిచేసే ఆచారం లేదు. మనం కర్మవీరులం. మనది కర్మభూమి. దేవునిమీద భారంవేసి కర్మచేస్తూ పోవడమే మనపని అన్నాడు. గ్రీకులు వచ్చి మనకు, నక్షత్ర ఫలితాలనీ, గ్రహచారమనీ నేర్పి వెళ్లారు. అదంతా చాదస్తం అన్నాడు స్వామి రాపోదాం, బీచీ ఖాళీ అవుతున్నది."

2

శశిధర్ చేసిన ఆలోచనా, వాడిచ్చిన సలహా దమయంతితో చెప్పాడు సూర్యప్రకాశరావు. శశిధర్‌కి తెలియకుండా రామశాస్త్రి దర్శనంచేసుకుని అరటిపళ్ళఅత్తం అక్కడుంచాడు.

"యిప్పుడప్పుడే నీకేమీ కలిసిరాదు సూర్యం. గ్రహచారం బాగాలేదు." అన్నాడు రామశాస్త్రి.

"బోనీ పేరుమార్చుకుంటే కలిసివస్తుందేమో శాస్త్రిగారూ' పేరు మార్చుకున్న వారు నిర్మాతలైనారు. కలర్ లాబొరేటరీ పెట్టారు." అని రానినవ్వు నవ్వాడు సూర్యప్రకాశరావు.

రామశాస్త్రి నవ్వాడు. "నీ కలాంటి నమ్మకముంటే తప్పకుండా మార్చుకో సూర్యం!" అన్నాడు శాస్త్రిగారు.

సూర్యప్రకాశరావు యింటికివస్తూ దోవలోనే పేరుమార్చుకుని "నల" అని పెట్టుకున్నాడు. సంతకం చేయటం సులభం, రెండే అక్షరాలు.

నల నిలబడి చెప్పుతున్నప్పుడు, దమయంతి వదినగార్ల కంచి పట్టుచీరలు యిస్త్రీ చేస్తున్నది.

"ప్రయాణానికి డబ్బుకావాలని అడుగుతున్నారనుకోనా? నేనూ వస్తానండీ. ఈమాటు మానాన్న వద్దకు వెళ్ళినప్పుడు, పిల్లలిద్దరూ మానాన్న వద్దే వుండిపోయారు. మీగడ పెరుగు అన్నం, అడుకునేందుకు, పొలంలో పనిచేసే పిల్లలూవున్నారు. మానాన్న వుండనీయు మన్నాడు. వదినా పిల్లలూ పండగ కని పుట్టింటి కెళ్లారు ఇంకారాలేదు. అక్క బావా, చెల్లీమరిదీ యాత్రా టికెట్ కొనుక్కుని, యాత్రలుచేసి వస్తామనివెళ్లారు. తమ్ముడు పట్నంలో చదువుతున్నాడు, శలవలకి రానని వ్రాసాడు. అన్న అత్తవారింపూరు వెళ్ళాడు. ఇల్లుకావురు మంటున్నదని అమ్మగూడా పిల్లలిద్దరినీ వుండనీయ మన్నది. పని అయిపోయింది.

పెట్టెంతా కెలికి, విరిగిపోయిన అరిగిపోయిన పాతవి రెండు బంగారుగాజులు తీసి యిచ్చింది. అవి అమ్మి డబ్బు తెచ్చాడు ప్రకాశరావు.

" యేదైనా వుద్యోగంగానీ, వ్యాపారంగానీ చేతాము రమ్మన్నాడుట స్నేహితుడు. వెళ్ళివస్తాం వదినగారూ! మీ తమ్ముడు మహాపట్నంలో ఒంటరిగా వుండటం మంచిదిగాదు. అని వదినగారితో అన్నది దమయంతి.

అత్తగారి పాదాలకిదణ్ణంపెట్టి. " మీఅబ్బాయి ఒక్కరూ వుండలేరు అత్తగారూ, సెలవీయండి "అనిచెప్పి బయలు దేరింది దమయంతి.

రైల్వే స్టేషన్లో కలుస్తానన్న శశిధర్ కంటపడలేదు. రైలు బయలు దేరబోయేదాకా అన్నివేపులాచూస్తూనే వున్నాడు నల. పచ్చదీపం, పచ్చజెండా, విజిల్, రైలుకూత. మెల్లిగా బయలు దేరిన పెట్టెలో యెక్కాడు నల. రైలు ప్లాటుఫామ్ దాటుతున్నంతసేపూ కిటికీలోంచి చూస్తూనే వున్నాడు మిత్రుని రాకకోసం. యెందుకో ఒకసారి ఆగింది. శశిధర్ పరుగెత్తు కొస్తున్నాడేమోనని, చేయూత యివ్వాలని, రైలు పెట్టె వాకిలివేపు వెళ్లాడు నల. రాలేదు రైలు మళ్లా బయలు దేరి ప్లాట్‌ఫామ్ వదలి, వేగాన్నందుకున్నది.

రైలు పెట్టె నిండిపోయింది. బిడ్డనెత్తుకుని నిలబడిన అమ్మాయిని చూడలేక, దమయంతి లేచి కూచున్నది. ఒక వృద్ధుడు పెట్టెమీదే ఒరిగి నిద్రపోతుంటే చూడలేక నలుడు తానులేచి వృద్ధునికిమేనువాల్చేందుకు చోటిచ్చాడు. ఆయన్ని అనుకుని మనుమడు పదేళ్ళవాడు కూచున్నాడు. వాడు కొంతసేపటికి తాతమీదికి ఒరిగి నిద్రకు జారాడు.

నల నిలబడి చూస్తున్నాడు. యేదో స్టేషన్. పెద్దజంక్షన్ పైబెర్తుమీదున్న ముప్ఫైయేళ్ళ అబ్బాయి తలకింద సూట్ కేస్ అందుకుని నేర్పుగా గొలుసు మీదుగా కడ్డీపట్టుకుదిగుతూ కిందికివచ్చి వెళ్ళిపోయాడు. పైబెర్తు ఖాళీ అయింది. నలుడు పైకెక్కి తలకింద చేయి పెట్టుకుని కాళ్ళుజాపి, పడుకోగానే నిద్ర ఆవరించింది. దమయంతి మూలగా కూచుని వెనక్కు అనుకుని నిద్రకు బడింది.

విద్రోహులు పట్టాలు తొలగించి నట్టున్నారు. రైలు పెట్టెలు వొరిగి పోయినై, రైలాగింది. అరుపులతో దమయంతీ నలా లేచారు. వారున్న రైలుపెట్టె పట్టాలమీదేవున్నది. ఇద్దరూ అందరితోపాటూదిగి సహాయంచేయటంలో రక్షించటంలో పాల్గొన్నారు. సహాయం అందేదాకా శ్రమిస్తూనేవున్నారు కూలీలు, పనివారు, యింజనీర్లు వచ్చి రైలుమార్గం బాగుచేసి పడిపోయిన పెట్టెలను విడదీసి, మిగిలినవాటిని కలిపి రైలు బయలుదేర దీశారు.

గమ్యంచేరామని సంతోషిస్తుండగా, పెట్టేమూటా టికట్లూ పోయినాయని గమనించారు నలదమయంతులు, కట్టుగుడ్డలతో నిలబడి పోయారు. ఆవదలో సాయపడుతూ, అంతాపోగొట్టుకున్నారని, టికెట్ కలెక్టరు, గేటుదాటి పోనిచ్చాడు. ఇద్దరూ దణ్ణం పెట్టారు.

సరిగ్గా అడివిలో వున్నట్టున్నది. యెవరూ తెలియదు. అన్నీ కొత్త మొహాలే. యెవరి నాశ్రయించాలో తెలియదు. రాజధాని తెలిసిన శశిధర్ తోడులేడు. అసలు నగరవాసుల వేషభాషలే వేరుగా వున్నాయి. చాలా వేషభాషలు చూస్తూ

వింటూ రాజమార్గాన వెళ్లారు. యెలాగైతేనేం ఒకపండితు డెదురుగా వచ్చాడు.

నలుడు నిలబడి దణ్ణంపెట్టి, తమకొచ్చిన యిక్కట్లు చెప్పాడు. ఆ పండితునికి పెక్కుభాషలొచ్చు, దేవభాషవచ్చు. అర్థం చేసుకున్నాడు. బాగా ప్రోత్సహించి ఆశపెట్టి తాను తప్పుకున్నాడీ కొత్తమనుషులను, స్నేహితులవల్ల మోసపోయారని అర్థమైంది. ఇది చాలక విధిగూడా యెదురుతిరిగి తన విలాసం చూపించింది. దానివల్ల అంతా పోగొట్టుకొన్నారిద్దరూ. ఆ పండితునికి, ఆకొత్తముఖంచూస్తే, జూదమాడి రాజ్యం కోల్పోయిన నలుని మొహంలాగా తోచింది.

"నువ్వు ఆశిస్తున్న వుద్యోగం, అంతతేలిగ్గా లభించదు. స్టూడియో యజమాని నాశ్రయించాలి. పనివారిని మెప్పించాలి. చాలామంది అవనిలో యింతకుముందే కుదురుకుని వున్నారు. యేదో పని దొరుకుతుందేమో, వెంట స్త్రీ గూడా వున్నదే. ఈ కొంచెం డబ్బూ తీసుకుని గుడికివెళ్లండి. గుడి దగ్గరే, అక్కడ శుభ్రంచేసేపని దొరుకుతుంది. తర్వాత శివుని దయ. "అని డబ్బుచేతబెట్టి తనదారిన తాను పోయాడు.

గుడికిచేరి, అర్చకునికి దణ్ణంపెట్టి, "స్వామీ! ఇక్కడ పని దొరుకుతుందని, శంభుశాస్త్రిగారు చెప్పిపంపారు మమ్మల్నిద్దర్నీ. మేము రాజధానికి కొత్త, మావూరులో జరగక పని వెతుక్కుంటూ వచ్చాము." అన్నాడు నలు.

"ప్రస్తుతం అంత పెద్దపనిలేదుగానీ, గుడిచుట్టూ, శుభ్రం చేసి ముగ్గుపెట్టి, పూజాసామగ్రి తోమి యివ్వాలి. కూడా స్త్రీ వుందిగా." అన్నాడర్చకుడు.

ఇద్దరూ పని అందుకున్నారు. రెండుపూటలా ప్రసాదం పెడతాడర్చకుడు. బాగానే జరుగుతున్నదనుకుంటే, ప్రసాదం తినబోతుండగా తమవంటివారువచ్చి, ఆకలి మొహాలతో దీనంగా అర్థిస్తే, యిచ్చేయాల్సి వస్తున్నది.

ఆరోజు తెల్లవారుజామున నలకు మెలకువవచ్చి లేచి చూస్తే పైబట్టలేదు. యెవరో యెత్తుకపోయారు. "అంతే తన స్థితికంటే హీనస్థితిలో వున్నవాడు వున్నాడన్నమాట" అనుకుని పనిలోకి పోయాడు.

ఆ రాత్రికి అర్చకుడు యిచ్చిన గదికివస్తే దమయంతి అక్కడలేదు. ప్రసాదం తెచ్చుకొనుట మరిచాడు. తెచ్చుకొని తినగూడా లేదు. రాత్రల్లా మేలుకునేవున్నాడు నల. గదిలో దమయంతి కనబడక, ఊరట కలిగించే ఆమెమాటలులేక, సేదదీర్చే పానుపులేక, ఆమెరూపం కళ్ళెదుటలేక విహ్వలుడైపోడు నల. మనస్సు పరిపరివిధాల పోయింది.

దమయంతితో పనిచేసే సాటి అమ్మాయి అన్నదట. ఆ అమ్మాయి, గుడిముందు వీధిచిమ్మి ముగ్గుపెడుతుంది రెండు పూటలా.

"చిత్రసీమలో వెళ్ళేం పట్టుకునే. వేషమూ రాణికి లాంఛనంగా చామరం వీచే వేషమూ యిస్తారు. పోదాం రా, కాసేపే, నువ్వే అలంకారం చేసుకోవచ్చు. అన్నీ అక్కడే వుంటాయి. నీవుఅసలు మహారాణీవేషం వేయొచ్చు, అలావుంటావు. ఆ వేషం మనకీయరనుకో, నీచీరమాసి చినిగిపోయింది. మరోటి కొనుక్కోవు? యేది నీమగడు కొనిచ్చినట్టులేదు. పనిఅంతా చేసే

వెళ్దాము. రాత్రికిరావచ్చు." అని బాగా ప్రోత్సహించి తీసికెళ్ళింది. అప్పటినించీ ఆడపాదడపా ఆఅమ్మాయితో వెళ్ళి వస్తున్నదని గుర్తువచ్చి యెదురు చూస్తున్నాడు.

మరో ఆలోచన వచ్చింది. విసుగేసి పుట్టింటికెళ్ళిపోయిందేమో. అదేమంచిపని. నన్ను నేను కాపాడుకోలేని స్థితిలో, దమయంతినెలా కాపాడగలను. మంచి తిండిలేదు. మంచి చీరలేదు. ప్రసాదమేగతి. నాకు పైబట్టగూడా లేదు. కట్టుకున్నదంతా చిరుగులే.

తలతిప్పి గదంతా చూశాడు. తాను ఇదివరకు దమయంతి ఆరేసుకున్న చీరభాగం కంటబడింది. లేచి అదితీసుకుని కప్పుకున్నాడు. బైటికొచ్చి యిచ్చిన్న గేటుగొళ్ళెం తీసి నడిచి గడపదిలాడు. కొంత దూరం పోయాడు. దమయంతి వచ్చేసిందేమోనని వెనక్కు వచ్చాడు. గదిలో దమయంతిలేదు. తలుపులూ తీసివున్నాయి. మినుకుమినుకుమనే దీపపు బుడ్డి ఒకటి విగ్రహం పక్కన గదిలో వెలుగుతున్నది. తారకలు వెలుగుతున్నాయి.

మళ్ళా ధ్వజస్తంభం దాకా ప్రక్కకి వచ్చి ఉన్న గేటు వదిలాడు. అలా ముందుకు నడిచి, వెనక్కువచ్చి గేటుమీదుగా చూశాడు. దమయంతి కంటబడలేదు. తనను వదలి వెళ్ళిపోయినాననీ యేడుస్తుందేమోనని దుఃఖించాడు. మళ్ళీ బయలుదేరాడు. మూడవసారి వెనక్కువచ్చి గోపురంవేపు, సింహద్వారంవేపు చూసి గుండె పట్టి మనసు రాయిచేసుకుని వెళ్ళిపోయాడు.

దమయంతి గదికి వచ్చేప్పటికి బ్రాహ్మీ ముహూర్తం దాటింది. తోడువచ్చినమ్మాయీ ఆమే కాసేపు మేనులువా

ల్చారు. నలుడు కనపడక, వూహించలేక, అలిసి వుండటం వల్లా, వనిలోకెళ్లాడేమో తెల్లారి కంటబడతాడని కళ్లుమూసింది.

కోడికూసింది. కాకులరిచినై ఇద్దరూలేచి కాలకృత్యాలు తీర్చుకుని పనిమొదలెట్టారు.

తెల్లవారినా నలుడు ఐపులేడు. అర్చకుడిని అడిగితే తనకు తెలియదన్నాడు. తనకేమీ చెప్పలేదన్నాడు. ప్రసా దానికే రాలేదన్నాడు.

"జీతం కావాలేమో ! అమ్మాయ్ ! అది నాచేతిలో లేదు. మాపైన మరో అధికారి వున్నాడు. అయనతో చెప్పుకోవాలి. పోనీ నువ్వు చెప్పుకోపోయి."

రెండు రోజు లేదురు చూసింది. యెటునించన్నా వస్తు న్నాడేమోనని, పూలతోటలో పూలుకోస్తున్నాడేమోననీ, కొబ్బ రి బొండాలు పెచ్చులూడ దీస్తున్నాడేమోననీ, తిరిగి తిరిగి వెతికి వెతికి కళ్లు తుడుచు కున్నది దమయంతి.

రెండవ అమ్మాయి దుర్గవచ్చింది. "వాళ్లుమరీ తక్కు విచ్చారు రాము! మరోచోటికి పోదాం రా. నా సావాసగత్తె బాగా సంపాయిస్తున్నది. చిన్న చిన్న వేషాలుగూడా వేస్తు న్నది. దానికిసాయంగా యింకా నలుగు రమ్మాయిలున్నా రు. ఇక్కడేమున్నది. ఆకాస్తా ప్రసాదానికే చాలా పని తగి లిసున్నాడు అర్చకుడు అర్చకుకు మీ ఆయన పనిగూడా నువే చేసినా, యిద్దరిదీ ప్రసాదం యిస్తున్నాడా? లేదు. నే నిన్ననే చెప్పాలే మానేస్తున్నామని. పోదాంరా. తలకు

మూనెలేదు. కట్టుకోను మంచిచీరలేదు. నీ పాతచీర చినగి సగమైంది. దానిని మీ ఆయన పైన కప్పుకెళ్లారేమో. అదీలేదు.

నీళ్ల లేనిగదిలో వుండలేకపోయింది దమయంతి, మంచి రోజులొస్తాయి లెమ్మని, అతనితో నే కాలం గడపాలనుకుంటే చెప్పకుండా వెళ్ళిపోయాడు, ఒంటరివాడౌతాడని గదా కూడా వచ్చింది పని యెవరికోసం చేయాలి? ఈ చాకిరీ తండ్రి యింట్లోనే చేయచ్చు కానీ దుర్గవెంటే వెళ్లాలని నిశ్చయం చేసుకున్నది. లేచి అనుసరించింది.

మెస్ భోజనం బాగున్నది. ఎక్స్ట్రా వేషాలేసే అమ్మాయిల గదిలో వుండమన్నారు. దాసీవేషాలేసే అమ్మాయిలకు అలంకారంచేసేపని యిచ్చారు. అలంకార సామగ్రిఅందిస్తారు.

మంచిగా వుంటూ మేకప్ బాగా చేస్తున్నదని గమనించి రాకుమార్తె, మహారాణి వేషంగూడా అలంకారం చేయమన్నారు. ఇంకామంచి నూతన సామగ్రీ దుస్తులు అందించారు.

ఓ రోజున చిన్నతారకి రాజకుమార్తె వేషంవేసి అలంకారం చేస్తున్నది దమయంతి. ఆ మధ్యాహ్నమే షూటింగ్ వున్నది. ఒకకొత్తగా వచ్చినమ్మాయి, దాసీవేషం వేసేది వచ్చి కసిరింది. ఈసడించింది, చేతులు తిప్పుతూ అన్నది.

"రాణివా? రాణీగారిదగ్గర పనిచేసేదానివా? ఇంతసేపేం చేస్తున్నావ్? యెంతసేపటికీ అలంకారం తెమలదేం, నువ్వు నిలువుటద్దంలో చూసుకోటమే సరిపోతున్నది, వన్నెవన్నెల చీరలూ, మహారాణీలాగా తిండీ, అన్నీ అందించేందుకు నీ

చేతికింద మనుషులూ, యెంతమంది దాసీలు కావాలేంనీకు? కాలు కిందబెట్టకుండా యెక్కడికెళ్లాలన్నా వాహనం, హంస తూలికాతల్పం లాగావక్కా, నీ అందంనువ్వూ వాడెవరో ముహూర్తాలు పెట్టే, యేంపేరు పెట్టుకోవాలో చెప్పే బావనీడు నీకోసం వస్తున్నట్టున్నాడు. నీవివరాలు అడుగుతాడు. యెన్ని రోజులైంది ఇక్కడికివచ్చి? అనడుగుతున్నాడు. వాడికెందుకూ మీ పూరా వాడిదీ? ” అలా అరుస్తున్నది.

రాకుమార్తె పాత్రవేసే అమ్మాయి లేచి నవ్వుతూవెళ్ళిపోయింది. మరొకమ్మాయి సింగారానికి వచ్చింది.

“యెంతబాగా శిరోజాలంకరణ చేస్తావూ? బ్యూటీ పార్లర్ లో పనిచేసే దానివా? యెందుకు మానేశావూ? అదా, కొత్తగా వచ్చిందిలే యిక్కడికి. పాపం మర్యాదలు తెలియవు. కథానాయిక వేషం వేస్తున్నాననుకుంటున్నది. పళ్ళెం పట్టకు నిలబడుతున్నాను, విసిరితో విసురుతున్నాననుకోదు. అది సరేగానీ నీకేమైనా మంత్రాలొచ్చా అవి చదువుతావా ?” అనడిగింది.

కేశాలంకరణచేస్తున్న దమయంతి నవ్వింది. “యెందుకలా అనుకుంటావు ?” అనడుగుతూ పూలదండ అందంగా అమరుస్తున్నది.

“గేటుదగ్గరా, దర్శకునితోవచ్చే కుక్కలూ నిన్ను చూడంగానే, తోకాడిస్తూవచ్చి, నీపాదాలు నాకుతాయి, మరెవరన్నా అనుమానాస్పదంగా కనబడగానే మీదబడి కరవటానికి వస్తాయి. మెడకి పటకా గొలుసూ వుంటాయనుకో.” అన్నది

"నువ్వూరికే హాస్యానికి అలా అంటున్నావు, ఉమాదేవీ! నాకేమీరావు." అన్నది దమయంతి,

అలంకారమైపోయి ఉమాదేవి వెళ్ళిపోయింది. అలావని చేస్తుండగా దుర్గవచ్చి భోజనం వేళైందని పిలిచింది. దమయంతిలేచి, అన్నీ సర్ది దుర్గతో వెళ్ళింది. ముఖద్వారం దాటి పృటికి, విలువైన కొత్తకారులో ఒకామెకూచుని కనిపించింది. తలుపుతీసి పట్టుకుని శంకరశాస్త్రి అనే జ్యోతిష్కుడు నిలబడి వున్నాడు.

"రామ్మా! అమ్మగారు నిర్మాత కపర్ధిగారిభార్య. ఇవాళ మువు మెస్‌కి వెళ్ళద్దు. అమ్మగారు తమయింటికి తెమ్మన్నారు నిన్ను. దుర్గ తక్కువవాళ్ళతో వ్యాన్‌లోవెళ్తుంది. అమెనుపోనీ" అన్నాడు.

కారులో ఆమె పక్కనే కూచున్నాది దమయంతి శంకర శాస్త్రి డ్రైవరుగా చక్రంముందు కూచున్నాడు. యెదుటిఅద్దంలో వారిద్దరినీ చూస్తూ చెప్పాకెళ్లాడు

"ఈమె దమయంతి హైమవతమ్మగారూ! మీరిద్దరూ అప్పచెల్లెల బిడ్డలు. మీరు రాజధాని వచ్చేపేనాటికి మీ యీ చెల్లెలు ఆరేళ్ళమ్మాయి నేను శలవు అడిగి తీసుకుని స్వంత వూరువెళ్తే యీమె తండ్రి తన అల్లుడూ కూతురూ యేమైనారో తెలియలేదని విచారించాడు.

"మీరు రాజధానిలో, చిత్రసీమలో పనిచేస్తున్నారు. యెక్కడైనా నాఅల్లుడూ కూతురూ కంటబడితే యింటికిరమ్మ

స్నానని చెప్పండి. పిల్లలిద్దరూ క్షేమంగా వున్నారు. నా పిల్లలంతా పట్నాలకి తరలి పోయారు. నేనూ మా ఆవిడా, యీ మనుమడూ మనుమరాలూ అంతే. వీరిద్దరూ వచ్చిన వేళా విశేషమేమో, పంటలు బాగా పండాయి. కొత్త పొలం పదెకరాలు కొన్నామని చెప్పండి. అని కంట తడి పెట్టాడు. అన్నాడు డ్రైవ్ చేస్తూ.

"అయ్యో! చెల్లెలా! దామూ! నీ చిన్నప్పుడు నిన్ను యెత్తుకుని ఆడించిన అక్కను నేను, ఇక్కడెందుకున్నావూ? పురిటిపత్రికా పెట్టకుండా వున్నాడూ? ఇంకటరికాదా! యెందుకున్నావూ? నేను కూడా వస్తాను. మన వూరు వెళ్దాం. బాబాయిని చూసి చాలా కాలమైంది." అన్నది హైమవతీ దేవి.

ఇంటికి తీసికెళ్ళి ఆదరించింది. తమ చిత్రాలూ వాటి ఆదాయ వ్యయాలూ వినోదంగా చెప్పేది.

ఒకవారం గడిచే లోపల దమయంతి యేం జరిగిందీ వివరించి హైమవతీ దేవికి చెప్పింది.

చిత్రమేమిటంటే అక్కా, చిత్రసీమలోనూ చిత్రశాలలోనూ గూడా జీవితం గడపటం యిబ్బందే. మొగుడొదిలేసి పోతే మరొకడిని పట్టాలని, చిత్రశాలలో పనికి కుదిరానని అనుకుని "పెళ్ళాడుతావా? అని అడిగేవారు. 'అడను నా భర్త కోసం వెతుకుతున్నాను" అన్నాను. "కావాలనుకుంటే వాడే రాడూ? వదిలేశాడేమో బుద్ధిహీనుడు. ఇంత సుందరీమణిని వదిలి నేరేమునసిని వెతుకుతూ వెళ్ళినవాడు మతిపోయినవాడై

యుండాలి, నేనునీకు కథానాయిక వేషం యిప్పిస్తాను. నేను నిర్మాతను, నీకు అలంకారమే వేయక్కర్లా. సహజ సౌందర్యమే యెక్కువ. మోహిని, త్రిపురసుందరి, జగజ్జననిలాగా వుంటావు అని పేలుతుండగా ప్రమాదం జరిగి స్విచ్‌వదులై పూడి వేలాడింది. సరిగా పెట్టబోయినాడు, విద్యుత్‌శక్తి ప్రవహించే వైర్‌తాకి, విడిబడలేక విలవిల లాడాడు. కేకలు వేశాడు. అక్కడున్న పనివాళ్లు ఆ కేకలకి వచ్చారు. కర్రలసాయంతో ఆయన్ని వైర్‌నించి విడదీశారు. అంబులెన్స్ వచ్చింది. స్ట్రెచెర్‌మీదేవుంచి దాంట్లో వుంచారు. హాస్పటల్‌కి తీసికెళ్లారు. తర్వాతేమైందో తెలియదు. హైమవతీదేవి నవ్వింది.

మరునాడు తమపూలతోట చూపిస్తూ అన్నది. "మన ప్రయాణం రేపేదామూ. శాస్త్రిగారూ ఆయనభార్యా గూడా మనతో వస్తున్నారు వారు వారిపొలాలమీది ఆదాయం తెచ్చుకోవాలిట. బాబాయినీ పిల్లల్నిచూసి, బ్రాహ్మణ కోడూరు చూస్తానేను, యెప్పుడో చిన్నప్పుడు తిరిగిన చోట్లు చూడాలి"

## 4

ఒక పాతికేళ్ళ అబ్బాయి చిత్రాల బొమ్మలు, అతికిస్తున్నాడు పైదా వుడకబెట్టిన కుండ నిచ్చెనకి వేలాడుతున్నది. నిచ్చెన పడిపోకుండా పట్టుకు నిలబడమంటే, నల కింద నిలబడి పట్టుకు నించున్నాడు. చిత్రపటాలతికిస్తున్న అబ్బాయిపేరు సుబ్బారావు. సుబ్బారావు దిగివచ్చాడు. నిచ్చెనా, కుండా మోసుకు రమ్మన్నాడు. కుంచె సుబ్బారావు చేతిలో వున్నది. నలుడు మోసుకొచ్చాడు, మరొక మంచిచోటు చూసి నిచ్చెన గోడకు అనాడు.

"నువ్వు నిచ్చెనెక్కి పటాలతికించు, నేనింక యెక్కలేను నా కిచ్చేదాంట్లో సగమిస్తాలే." అన్నాడు,

అలా యిద్దరూ తిరుగుతూ మోస్తూ చిత్రపటాలన్నీ అతికించారు. నల సుబ్బారావు వెంట వెళ్లాడు.

సుబ్బారావు తనకి రొట్టెలూ, అన్నం, కూరా, మజ్జిగలో సగం సగం తీసి వేరే ఆకులో, కుండ గ్లాసులో పోసి నలునికిచ్చాడు తింటున్నారు.

"ఇదివరకేం చేసేవాడివి? యెక్కడా యెంతిచ్చేవారూ? యెందుకు పంపేశారూ?" సుబ్బారావు తింటూ, అడుగుతూ, పరిశీలనగా చూశాడు. "గొప్పింటి అబ్బాయిలాగా వున్నావే! ఇంటి నుంచి పారిపోయి వచ్చావా? సినిమాలో వేషం కావాలా? నేను అలాగే పారిపోయి వచ్చిన వాడినే అనుకో. వేషమనేది అంత తేలిగ్గా యివ్వరు. ఆశ్రయించాలి. చాకిరీచేసి మెప్పించాలి. పత్తేదారు వేషం వేస్తానిమ్మంటే దఫేదారు వేషమిచ్చారు' అని బాగానవ్వాడు. "చెప్పు మరి" అంటూనే

"బొమ్మలు గీసి రంగులు వేసి అమ్మేవాడిని. గిట్టుబాటు కాక నిషధ వదిలి వచ్చాను. చాకిరీ చేస్తాను. ఆశ్రయించటం రాదు. పనిచేస్తే పోయేదీ లేదు. ఇబ్బందీ లేదు." అన్నాడు తింటూ.

'అంతేనా? నీకు దురాశ లేదు. మేనేజరుగారితో మనవి చేసుకుందాం, అలా నిటారుగ్గా నిలబడకు నవాబుదర్జా చూపకు. గడ్డం, మీసం పెరిగిందే. సికెల్సు లేవూ?' అని లేచాడు సుబ్బారావు.

"లేవు ఈ ఆకులెక్కడ పారేయాల ?"

"పద. ఆ చెత్తకుండీలో పారేయ్యాలి."

ఇద్దరూ ఆకులుపారేసి తుడుచుకుని బయలుదేరివెళ్ళి మేనేజర్ను దర్శించారు.

మేనేజరునవ్వి చాక్‌పీస్‌యిచ్చి కొన్నిగీసి చూపమన్నాడు నల. నల్లనిగోడమీద, భవనం, భవనం లోపలా, బయటా, రాజబాటా, జలపాతం గీసి చూపాడు. మేనేజర్ మెచ్చి పెద్ద కాగితం పెన్సిలూ, రంటులపెట్టె యిచ్చాడు నల. అడవులు వుద్యానవనాలూ, గుఱ్ఱాలు, యేనుగులూ, జాగిలాలూ, వేటా, రాజదర్బార్, సంగీతసభ నాట్యసభ అలాసెంబెస్ గీసి రంగులందుకుని లైట్ అండ్ షేడ్ యిచ్చాడు.

మేనేజరూ, సుబ్బారావూ, ఆశ్చర్యపోయారు. సుబ్బారావు నలుని కౌగలించుకున్నాడు.

మేనేజరు అన్నాడు. "ఇంత ప్రతిభ ఉండీ దీనస్థితికెందుకొచ్చావూ?"

"కలి పురుషునికు కోపమొస్తే, దివాలా తీస్తాంపార్, అన్నీ యెదురు తిరుగుతాయి. కాలమహిమ."

మేనేజరు చిత్రాలూ వాల్‌పోస్టర్స్ గీసేపని యిచ్చాడు. తిండీ గుడ్డా అమరాయి.

ఓనాడు కుబుసం విప్పినపాము, ఆకలిమీద ఉండి, ఆహారం కోసం వెతుకుతూ, ముళ్ళపొదల మధ్యగా, రువ్వలు,

తుప్పలు మధ్యగా జరజరా పోతుండగా యేదో అడ్డమొచ్చింది. ఆకలిమీద కోపమొచ్చి పడగవిప్పి, అడ్డమొచ్చిన దానిని కాటువేయాలని చూస్తున్నది. రంగులు కుంచెతో వేస్తున్నాడు నలు. రంగులు కలుపు కుంటున్నాడు. పెద్దగోల వినబడింది. అన్నీ భద్రం చేసి గోలవినబడిన వేపు వెళ్లాడు.

ఒక మనిషిని చాలామంది చితక బాదుతున్నారు. ఒక్కడూ అంతమంది నెదిరించలేక పడిపోయాడు. తొక్కుతున్నారు. థు. థు. అంటున్నారు. బాదుతున్నారు. నలుడు అందర్నీ నెట్టి ఆమనషిని కాపాడి లేవదీశాడు. వాళ్ళకి కోపం వచ్చింది.

మవ్వెవరు మధ్యని ? వాడు కర్కోటకుడు. అధికవడ్డీలు కట్టి సొమ్ములు కాజేస్తున్నాడు. వైద్యంచేస్తానని రోగంముదరబెట్టి, 'నీకు నయంగాదు పో. నీకు ఆయుర్దాయం మూడింది. అని పంపేస్తున్నాడు. మరోవైద్యుడి దగ్గరకెల్తే, "కర్కోటకుడేనా యింతకుముందు వైద్యం చేసింది? వాడు ప్రాణంమీదకి తెస్తే మేము నయంచేసి బతికించాలా? డబ్బుముందే గుంజేస్తాడు. వాడి దగ్గరకే పొండి. అనికసిరి పంపేస్తున్నారు. అడ్డంలే. వీడినివాళ చంపేస్తాం. వాడినినమ్మావా నీ సొమ్మంతా లాగేసీ నిన్ను కొరగాని వాడినిచేసి తరిమేస్తాడు. " అని అరుస్తూ బెదిరిస్తూ మీది కొచ్చారు. మళ్లా బాదబోయారు. నలుడు అడ్డంగా చేతులుజాపి, తానుఅడ్డంగా నిలబడి వారిస్తూ మంచి చెప్పాడు.

" మీదోవన మీరు పొండి. చితక బాదిచారుగా. మీరు వయసులో వున్నారు, చాలామంది. వాడొక్కడే వయసు మళ్ళింది. అధర్మంగదూ ? మీ తప్పూలేదూ ? తెలిసే వైద్యానికి వెళ్లారు. ఔనా? అని నచ్చచెప్తూ పంపేయగలిగాడు వారిని.

కొన్ని రోజులు కర్కోటకుని యింటే వుండి, నలుడు సేవ చేసాడు. కర్కోటకుడు బాగా కోలుకున్నాడు.

"మనం వ్యాపారం నడుపుదాం. నువ్వాపని వదిలేసి నాతోరా. లాభాలు కొట్టేపద్ధతులు నాకు తెలుసు. నాగమణి లక్షాధికారి, దానికినేను, యితర వైద్యులు కుదరదని వదిలేసిన వ్యాధికుదిర్చాను. ఆమాటకొస్తే వ్యాధులుఅంటే బాగుంటుంది. నాగమణి నాదగ్గరే వుంటానన్నది. అన్నాడు కర్కోటకుడు.

మంచి వ్యాపారం పెద్దయెత్తున పెట్టి, యెలక్ట్రానిక్ వస్తువులు, యెలక్ట్రిక్ మోటారు సైకిళ్లూ, స్కూటర్లూ, గడియారాలూ, యెలక్ట్రిక్ కుక్కర్స్, రుబ్బుయంత్రాలు అమ్మసాగారు. నల తిండిపడక యేదోవ్యాధికి గురైనాడు. కర్కోటకుడే వైద్యం చేసాడు. కొట్టుమీద కాషియర్‌గా కూచునేవాడు.

వ్యాధి కుదరకపోగా నల నల్లబడి పోయాడు. బక్కవానిలాగా అయినాడు. నడుము కాళ్లూ వంకర పోయాయి మెడ నొప్పి.

అంత అనారోగ్యం తోనూ వ్యాపారం నడుపుతూనే వున్నాడు నల. ఆనాడు కొట్టుమూసి, మధ్యాన్నం భోజనం వేళా యింటికి వచ్చేప్పటికి, యింటిముందు జనం గుంపుగా మూగి కానవచ్చారు. నాగమణి కిందకూలబడి జుట్టుపీక్కుంటూ గుండెలు బాదుకుంటూ మొత్తుకుంటున్నది.

"వీడినినమ్మి నా జీవనాధారమైన చిత్రసీమ వదిలాను. నన్ను దగాచేశాడు. ఇరవై లక్షలు, పెట్టుబడికని చేతులోపోస్తే

యిదుగో అంటూనే నన్ను యెగవేసి, సొమ్మెక్కడ దాచావో చెప్పమంటే చెప్పకపోగా మందుమింగి, అదిచాలక వురికూడా పెట్టుకున్నాడు. మంచం మీద కాళ్ళు ఆనుతున్నాయని కాళ్లు పైకెత్తి చచ్చాడు. నన్ను నట్టేట్లో ముంచాడు. ఇప్పుడు నామొహం యెవరు చూస్తారు. డబ్బూలేదు, వయసూలేదు. వీడి వైద్యంతో వున్న అందం కూడాపోయి జుట్టంతావూడి ఒకటీ అరా వుండే పొడలు వళ్ళంతా వ్యాపించాయి.

మూగివున్నవారిలో కొంతమంది ముందుకొచ్చి, నాగమణినే దూషిస్తున్నారు.

"నువే వాడి చావుకికారణం, వాడు విలువైన వజ్రాలు కొని దాచాడనీ, వాటిని కాజేయాలని వాడిదగ్గర చేరావు. నీ రోగం కుదిర్చాడు. కుక్కాళ గుండ్రాయితో తీరిందట. నువే హత్యచేశావని ఋజువుకాకముందే పో. నీ షోకులకీ తిప్పటలకి తాగుడుకీ చాలాఖర్చుచేశాడు. పన్నెండులక్షల అప్పులున్నాయి. ఉన్నవన్నీ ఆయినకాడి కమ్మి అప్పులు మేం చెల్లుబెడతాం నీదోవన నువ్వుపో. వజ్రాలెక్కడ దాచిందీ అంతుబట్టక వాడిని చంపావు."

రక్షకభటులూ, పైఅధికారులూ బంధువులూ వచ్చారు. బంధువులకి నిలబడివున్న నలుడు కంట బడ్డాడు.

'ఇదుగో యీ అంబిష్టుడే వ్యాపారం నడుపుతున్నది. "అని మీదికొచ్చి," కొట్టు తాళాలిచ్చేయి. అని జబర్దస్తీ చేశాడు.

నలుడు మారుమాటాడక తాళాలిచ్చేశారు.

"పో, యుహ, నీతో అవసరంలేదు. "అన్నాడు. వింత పడుతూ రాజబాట పట్టి పోతున్నాడు. గర్వంలేదు. వెవకనించి వొకమనిషివచ్చి కలుసుకుని కూడానడుస్తూ ధైర్యం చెప్పాడు.

'నువేం బయపడకు. కర్కోటకుడు చావలేదు. అదేదో మందు మింగితే అలా కనిపిస్తారుట చెప్పాడు. నాగమణిని వదిలించుకోవాలని ఆలా చేశాడు. వేరేవుపాయం లేదన్నాడు.

'బతికివున్న మనిషినే తగలేస్తారా మీజాతిలో, చావలేదంటుంటివి." అనడిగాడు నల.

తగలేయము వాడిని. మోసగాడని, కర్కోటకుడని నలుగు రెరుగా అసహ్యంచుకుని, మోసుకెల్లి స్మశానంలో పారేసి వెళ్ళిపోతాం. నిర్మానుష్య మయ్యాక మళ్లావచ్చి, విరుగుడు గొంతులోపోసి, లేచేట్టుచేసి, తీసికెళ్తాం. మేమునలుగురం నాగపట్టనం వెళ్ళిపోతాం. అక్కడవాడికి పెద్దమేడవున్నది. వజ్రాలు ఆమేడలో దాచి వుంచాడు. అవి విలువైనవి. వాటిని అమ్మి డబ్బుచేయటం వానికేచేతౌను. అందుకని కాపాడుతాం.

"మరి ఉరిపెట్టారు వాడికి." అనిసంశయం వెల్లడించాడు నల.

"అది నటన. వాడే పెట్టుకున్నాడు. ప్రాణాయామం పడితే వురియేమీ చేయలేదు. యేదీ నాలుక బైటికి రాలేదు. కళ్ళు వెళ్లుకు రాలేదు. నీవు అవన్నీగ మనించలేదు. యెవరైనా అనుమానిస్తారేమో నేపోతా. ఇదుగో చీటీనీకిమ్మన్నాడు. అని చీటీ నలుని చేతులోవుంచి, చెయ్యిమూసి వెళ్ళిపోయాడావ్యక్తి.

నలుడు నడుస్తూ చీటీవిప్పి చదివాడు.

'నలా! విచారించకు. నేను నీమేలుకే నిన్నలాచేశాను. దుక్కలాగావున్నావు యేనుగతిండి నువ్వు పనిచేయ లేవూ? అంటూన్నారు నిన్ను, నీ రూపంచూసి, "వీడు బంది పోతు ముఠాతో తగూపడి, విడిబడి పారిపోయివచ్చి నట్టు న్నాడు, అంటున్నారు. ఇప్పుడు నిన్నెవరూ అనుమానించరు. తేలిగ్గా పనిదొరుకుతుంది. నీతత్త్వం తెలిసి, నీ పనిచూసి నిన్ను అభిమానిస్తారు. గౌరవంగా చూస్తారు. నీకు మంచిరోజులు తెస్తున్నారు. ఒక్కదినంకూడా సందడిలేకుండా గడవటంలేదు. తప్పక వస్తాయి. నేను నీకుచెప్పి చేర్పిన ఔషధాలు తయారు చేసుకుని సేవించు. నీ మొదటిరూపం క్రమంగా వచ్చేస్తుంది. అనుమానించకు, బలహీనంకావు. నీ శ్రేయోభిలాషి కర్కోటక" అని వున్నది. నమ్మకంవుంచి బాటపట్టాడు నల.

## 5

"బాహుకా! నువ్వు మేనేజ్ చేయుటం మొదలెట్టాక మన రెస్టారెంట్ బాగా నడుస్తున్నది. డబ్బూచేస్తున్నది. అన్ని వంటకా లెట్లావచ్చు నీకూ? ఇదివరకెక్కడ పనిచేశావూ? కష్ట బాగా ఆకర్షిస్తున్నది. పక్కనుండే ఖాళీస్థలమంతా గరుడ మర్ఫని యెలా గౌరవించాలో నీకు బాగా తెలుసు. నీచేతి కింద పనివాళ్ళంత. మాట మర్యాదనేర్చి రెస్టారెంట్‌కి మంచిపేరు. ఆర్డర్సూ వస్తున్నాయి. చుట్టూతా నువ్వు వేయించిన పూలతోట పచ్చలలాంటి లాన్స్‌తో, బొమ్మలల్లే కత్తిరించిన మొక్కలతో బ్లూబెల్స్, రేరాణి, గడ్డిబంతి, పూలతో బాగా ఆకర్షిస్తున్నది. స్వాగతం చెప్పే మాలతీతీగ విరియబూసింది. ఊరికేనే కుతూ హలం ఆపుకోలేక అడుగు తున్నాను. గుట్టూమట్టూ లాగుదా మని గాదు."

"ధన్యవాదాలు బాస్! చాలాసంతోషం. మిమ్మల్ని మెప్పించగలిగాను. నేను నిషధలో రెస్టారెంట్స్ నడిపేవాడిని." అన్నాడు బాహుక పేరుపెట్టుకున్నాయన

"నిషధేశ్వరుడు, అడవులపాలై నాడనీ, యేదీకలిసిరాక పట్నంపోతే భార్య తప్పిపోయిందనీ, కనపడలేదని కథలుగా చెప్పుకున్నారే"

"ఆయనవే ఆ రెస్టారెంట్సు. ఆయనే నేర్పరులూ నిపుణులూ కొత్తవంటకాలు నేర్పేవారూ అందగానే నాకవన్నీ నేర్పించారు. మీరు విన్నకథలు నిజమే. నన్ను నమ్మి గౌరవిస్తు చాలా అధికారమిచ్చిన నాథుడు లేడని. కొత్తవారు నామీద దాష్టీకం చేయటానికి నియమించబడ్డారని గ్రహించి, నిషధ వదిలి వచ్చేశాను."

బాహుక నిలబడి చేతులు కట్టుకుని అన్నాడు.

"యేమో! నమ్మాలేమో! అది సరేగాని! నేను గుఱ్ఱపు పందేలలో పాల్గొంటాను. వాటివల్ల కొంత రాబడి వస్తుంది. నిషధేశ్వరుడు గూడా గుఱ్ఱపు పందేలలో పాల్గొనేవాడని విన్నా".

"పాల్గొనేవాడు. నేనూ నాయజమానీ గుఱ్ఱాలను యెన్నిక చేసేవారము. అంతేకాక పోటీకివెళ్ళేగుఱ్ఱాలకి శిక్షణ యివ్వటం, వాటిఆరోగ్యం, వ్యాయామం, సాధనా అవి గూడా చూసేవాళ్ళం. నేను మాలీస్ చేసే వాడిని."

"వింతేమరి. ఒట్టి వంటవాడివి. మేనేజ్ చేయటవచ్చు అనుకున్నాను. బావుంది. మనం గుఱ్ఱాలను పరిశీలనచేసి యెన్నికచేసి కొనాలి. వాటికి తర్ఫీదివ్వాలి. రేపు నువ్వు రావాలి. నీ చేతికింది పనివారు రెస్టారెంట్స్ చూస్తార్లే. నమ్మకస్తులే."

" అలాగేసార్ ! "

" రాత్రికి నా భవనంలో వుండు. "

" అలాగే సార్. "

# 6

యోబాహుకా ! పోటీదగ్గర పడుతున్నరే. రౌతుకాలు విరుచుకుని మంచం మీదున్నాడు. చాలా డబ్బువెచ్చించి కొన్నామే గుర్రాన్ని బాగా శిక్షణా యిచ్చావు. నిన్ను చూసిన రోజునుంచే ఆ గుర్రం సకిలిస్తూ తనసంతోషం వెల్లడిస్తున్నది. నువ్వు ఆదివరకే తెలుసేమో ! తక్కిన నాలుగు గుర్రాలుగూడా ఆరోగ్యంగా వుత్సాహంగా వున్నాయి. వాటి జూలు వట్టులాగా వుండి మెరుస్తున్నది. వాటి ఆహారం సంగతి నీకే తెలుసు. "

" ధన్యుణ్ణిసార్ ! పరవాలేదు పోటీకెళ్లే రౌతుకి కాలు నయం కావచ్చింది. ఆరువారాలు అయింది కట్టు తీసేయచ్చు అన్నాడు వైద్యుడు. "

" కాని పోటీకి స్వారీచేయరాదు అంటున్నాడు వైద్యుడు నువే వెళ్లాలేమో పోటీకి. "

" వెళ్లమని తమ రనుమతిస్తే నేనేవెళ్లగలనుసార్. మీరు సంశయించక్కర్లేదు." బాహుక వుత్సాహంగా అన్నాడు.

" నువా ! బాహుకా! కానీ నీ కాళ్లూ చేతులూ తిన్నగా లేవు. కళ్ళెం పట్టుకోగలవా? నీపాదాలకి స్టిరప్స్ అందుతాయా అని కళ్లు పెద్దవి చేసి చూశాడు అధికారి రూట్ వరాన్

" అందుతాయిసార్! నాకల్లూ చేతులూ బలంగా చురుగ్గా వున్నాయిసార్. స్వారీచేసి చూపనా ?

నాడిగులు తీరింది బాహుకా! నువ్వు గెలిచి బహుమానం తేవాలేగాని, అందులో సగం నీకు బహుమతిగా యిస్తా. రూట్ వరాన్ సంతోషంగా అన్నాడు.

ధన్యుణ్ణి సార్ అనుమోదించారు.

## 7

బాహుకుని కేక వేసుకురా అని ఒక సేవకుని పంపితే మనిషి అందలేదని వచ్చాడు. పోటీకి వెళ్ళి గెల్చి తెచ్చిన ధనంలో సగం యిద్దామనీ, పారేసుకుంటాడేమో, కోశాగారంలో వుంచమన్నావా? అని అడుగుదామనీ లేదా స్వంత యిల్లు కొనుక్కుంటాడేమో తెలుసుకుందామనీ, పెళ్ళి చేసుకునే వుద్దేశంలో వున్నాడేమో తెలుసుకుందామనీ రూట్‌వరాన్ ఆలోచిస్తున్నాడు. మంచి గుఱ్ఱాల్ని యెన్నిక చేశాడు బాహుక.

అదెందుకు వద్దంటావు? చాలా అందంగా చురుగ్గా వున్నదే బాహుకా! అని అడిగితే,

దానికి సుడి వుంది సార్! చూపుతా రండి అని తీసికెళ్ళి ముఖం మీదికి పడి చిక్కగా వున్న జూలు తొలగించి చూపాడు సుడి.

ఇదెందుకొద్దు? తెల్లగా అందంగా వున్నదే? అని వరాన్ అంటే,

అది సాధారణ గుఱ్ఱం సార్! బళ్ళు లాగేందుకూ, పొలం దున్నేందుకు, ధాన్యపుకలకులు తొక్కేందుకూ పనికి వస్తుంది సార్! అది పోటీకి పనికిరాదు. యజమాని విలువ తెలుసుకోలేదు. ఇంగితమూ గ్రహించలేదు. అది పంచకళ్యాణి కాదు.

మేలుజాతీ కాదు. పూరికే అందంగా వున్నదంతే. చూపించి ఋజువు చేయనా? అన్నాడు వుత్సాహంగా.

రుతుపరాన్‌కి వినోదం కలిగింది.

యెలా ఋజువు చేయగలవు? అన్నాడు.

రండి చూపుతా.

గుఱ్ఱాలకి తర్ఫీదిచ్చే బయలు ప్రదేశంలోకి తీసికెళ్ళాడు గుఱ్ఱాన్నీ యజమానినీ.

జీనువేసి ఒడుపుగా యెక్కి కళ్ళెం పట్టాడు బాహుక. గుఱ్ఱం నడిచింది. వేగం అందుకోదు. ట్రాట్ చేయదు హెచ్చరిస్తే అర్థంగాక ఆగిపోతుంది. కొరడా ఝళిపిస్తూ పరుగెత్తిస్తే ఆయాసపడుతుంది. మెడకట్టి సన్న చేసినా యెటు వెళ్ళాలో, యెక్కడాగాలో తెలుసుకోదు. చివరికి బాహుక స్వారీ చేయలేక కిందబడినట్టు నటించాడు. గుఱ్ఱం వెళ్ళిపోయిందిగానీ, యజమానికోసం ఆగలేదు. ఈలవేస్తే రాదు. బాహుక నవ్వుతూ లేచి నిలబడి కుంటుతూ వచ్చాడు. మరొక రౌతు పరుగెత్తుకెళ్ళి ఆ గుఱ్ఱాన్ని తెచ్చాడు.

రూట్‌పరాన్ బాగా నవ్వాడు. బాహుక వీపు తట్టి మెచ్చి తన మెడలోని బంగారు గొలుసు తీసి బాహుక మెడలో వేశాడు.

బాహుక కృతజ్ఞత తెలిపాడు.

అదంతా గుర్తు చేసుకుంటూ వన విహారానికి వెళ్ళాడు పరాన్. అందమైన వనం. గుబురుగా వున్న చెట్లు, పొదలుగా వున్న చెట్లు పరిమళం విరజిమ్ముతున్న పూలచెట్లు, రాతి

తిన్నెలూ, పావురాలూ, నెమళ్ళూ, అడవి పిచ్చుకలూ, పాల పిట్టలూ, పంచెవన్నెల రామచిలుకలూ, పూర్తిగా ఆకుపచ్చగా వున్న ఆడచిలుకలూ, గోరువంకలూ, నీటి కొలను, నీటిలో కలువలు పద్మాలూ, నునుపైన కాలిబాటకిరుపక్కలా బొట్టిపూల మొక్కలూ, అన్ని రంగులలో చంద్రకాంతలూ విరియబూసినై వేయి వరాలు, మందార, గన్నేరు, జాజి, విరజాజి, సన్నజాజి మల్లె గరుడమల్లె విరూపాక్షి మల్లెలు, దిల్‌బహార్, విష్ణుక్రాంత, శివలింగపూల వృక్షం, పున్నాగ, మొగలిపొదలు అలా చూస్తు వెళ్ళి ఒక గుబురైన పొద అడ్డంగా వున్న చోట తిన్నె మీద కూచున్నాడు పరాన్.

సూర్యుడస్తమించబోతూ, వేడితగ్గి, చెంగలువ పూవు రంగులోనూ, మంకెనపూవు రంగులోనూ నిండుగా కనిపిస్తు కిరణాలు పంపుతున్నాడు. మాటలు వినబడుతున్నాయి.

నువేమంటావు? వాడు చేసిన పనికి? ఒకడు

వాడు నా పక్షమెందుకు పలుకుతాడు? తానెట్లా చెపితే అట్లా వింటాడు దొర అని వాడికి గర్వం. కళ్ళు కనపడుతున్నాయా అసలు? రెండవవాడు.

నీవేమంటావు, నీ సంగతి చెప్పు అది బాహుకుని గొంతు.

నాకు బాగుంది. నేను మెచ్చుతాను మంచికి మంచీ, చెడుకు చెడూ చేస్తేనే ప్రాణం హాయిగా వుంటుంది. వీడిని మోసగించి వీడి డబ్బునీ, స్త్రీనీ దోచుకుపోయాడు వీడి స్నేహితుడు బికారి అయి ప్రతీకారం చేస్తే తప్పేమిటి అధర్మమెక్కడున్నదీ, అలా చేయకపోతే చేతకాని దద్దమ్మ అంటారు.

యెలా చేశాడు ప్రతీకారం? బాహుక అడుగుతున్నాడు.

తనకపకారం చేసినవాడి శత్రువుతో చేయికలిపి పథకం వేసి తనను వంచించినవాడి డబ్బంతా పెట్టుబడి పెట్టించి ఆకాశ సౌధం కట్టించి అమ్మితే లక్షలు లాభాలు వస్తాయని నమ్మించాడు, భ్రమ కల్పించాడు, తీరా సౌధం పూర్తయేనాటికి, భూదురాక్రమణ నేరం కింద కారాగారంలో వుంచబడ్డాడు, ఆ స్త్రీ యేమో లోతు తెలియక అదేదో సంఘంలో చేరి అంతా కోల్పోయి ధనాగారం దివానా తీసి డబ్బు అందక దాసిగా కుదిరింది, వీడి కడుపుమంట తగ్గింది.

బాహుక పకాపక నవ్వాడు.

అందులో ధైవత్త్వమేదీ? గొప్పతనమేదీ? గొప్ప నీతి యేదీ ధర్మమునందాసక్తి యేదీ?

నీవేమంటావు? మొదటివాడడిగాడు.

ఆపదలందు ధైర్యగుణమంచిత సంపదలందు తాల్మి యున్ అన్నారు, సానుభూతి చూపితే మానవుడవుతాడు, ఇక్కట్టు తీర్చటం దైవలక్షణం, అది ఆచరించారా? చెట్లు చూడు, తాము యెండ అనుభవిస్తు నీకు చల్లని నీడనిస్తాయి, ఆవు తాను గడ్డి తిని నీకు తీయని పాలు యిస్తుంది, యెద్దు తాను గడ్డీ గలికా మేసి బాగా పనిచేసి పెడతాయి, వాటి చర్మం మాంసం అన్నీ పనికివస్తాయి, అందుకే అశ్వర్ధ వృక్షం పూజిస్తాము, బసవేశ్వర అంటాము, గోమాత అంటాము.

నీది మెట్ట వేదాంతం లేదా చాదస్తం, నీవు దొరకు అంతరంగికుడవనీ, నీవే ప్రభువ్వి కావాలని చూస్తున్నావనీ నీమీద నేరాలెక్కుతున్నాయి, నిన్ను తరిమేయాలని చూస్తున్నారు, ముందాసంగతి తెలుసుకో, యెప్పుడు నిన్ను దేంటో యిరికిస్తారో చెప్పలేము, మా హితము వినేట్టు లేరు ద్రోహిలు కాసుకో.

యేమి చేయుగలరు నన్ను, దైవము లేదా?

విషం పెట్టించి ప్రభువును నీవే చంపావంటారు.

యెలా అంటారు, నేను తిననిదీ దొరయేమీ తినడు, నేను తిననీయను.

వెర్రి మొఖమా! సొమ్ము నీ గదిలో దాచి దొంగవని ఋజువు చేస్తారు.

నాకు పెట్టే బేడా లేవే, కుక్కలున్నాయి, వేలిముద్రిలు పడతాయి, సత్యమెప్పుడూ పైకి వస్తుంది, నేరం బైట పడగానే నేరస్థులు శిక్షకు లోనౌతారు, ఆనాడు వారి మానసిక బాధ వర్ణనాతీతం, యెందుకు చేశా యా యిటువంటి పాడు పని అని వాపోతారు, నువ్వు వారికి ముందే చెప్పు, అటువంటి ఆలోచనలు చేయద్దు అని, యేమి జరుగుతున్నది చూస్తున్నాము, వింటున్నాము, తప్పించుకోలేవు, దానికొకటే మార్గం, ముందే అటువంటి దురూహలను అరికట్టి తరిమేయాలి, బాహుక శాంతంగా అన్నాడు.

నీ పెట్టి సిది, అగ్రికులమా మీది? ఆర్యావర్తమా మీది? అని నవ్వాడు మొదటివాడు.

పాపపుటూహలు రానీయనివాడే అగ్నికులం.

సత్యాన్ని ఆరాధించేవాడే ఆర్యావర్త నివాసి అన్నాడు బాహుక.

పోదాం రా, సూర్యుడ స్తమించాడు. నీకు వంట వేళైంది అని నవ్వుతూ బాహుకని లేవదీశారు తక్కినవారు.

అవన్నీ వింటున్న పరాన్, వీడూ వంటవాడూ రెస్టారెంట్ నడిపే సాధారణుడు కాడేమో! అనుకుని తానూ లేచాడు.

## 7

తన మందిరంలో సుఖాసీనుడై ఆలోచిస్తూ బాహుకను పిలిపించాడు రుతుపరాన్.

బాహుకా!

యస్సార్! యెదురుగా నిలబడ్డాడు.

మనము సారస్వత సమావేశం జరిపి చర్చావేదిక అని పెట్టి పండితులను రావించి అందులో ఒక గొప్ప పండితుని సన్మానించబోతున్నాము, అతడు అవధానాలు చేశాడు.

చిత్తం, యేమని సెలవు? వారందరికీ స్పెషల్ వంట వండించనా?

అదెట్లాగో చేయాలిగానీ, నీవా చర్చా వేదికలో పాల్గొనాలి అన్నాడు నవ్వుతూ.

నేనెందుకు పాల్గొనాలి సార్! నేను పండితుడిని గాదే.

నువ్వేదో దాస్తున్నట్టు నాకనుమానంగా వున్నది బాహుకా! నువ్వు సామాన్యుడివి కాదేమో, యేపైనా వాడశాని

మందులు వాడి పరిశోధన చేసే వైద్యుడికి లొంగి యిలా అయినావేమో! నీ అసలు పేరు చెప్పవు, అదేం పేరు? యెవరు పెట్టారు? అది సరే, నేను నీకివ్వదలచిన ధనం, బహుమతిలో సగం యిస్తానన్నాను, గుర్తు లేదూ? అని ఆగాడు.

వున్నది సార్!

దాన్నెలా వెచ్చించదలచావు? మనకు ఘనవైద్యులున్నారు, నీ ఆరోగ్యం బాగుచేస్తారు, నీ స్వారీ పోటీలో గెలుపు చూశాక నాకలా చేయించాలనిపించింది, యేమంటావు?

ఘనవైద్యులూ వారి వైద్యమూ అవసరం లేదు సార్! ధనమిప్పిస్తే నేనే ఔషధాలు తయారుచేసి నిత్యమూ సేవిస్తాను, యెలా చేయాలో తెలుసు, పేర్లూ తెలుసు, అనుపానమూ తెలుసు అన్నాడు నవ్వుతూ.

వరాన్ ఆశ్చర్యపోయాడు, అలాగా యేదీ కొన్ని పేర్లు చెప్పు విందాం.

జీవామృతం, ఆనంద గుళికలు, సిద్ధమకర ధ్వజ, అమృత ఖర్జూర్ అన్నాడు నవ్వుతూ.

సరే, నీ యిష్టం, అది స్థిరపడింది, చర్చా వేదికలో పాల్గొనాలి, తప్పదు, తెలిసినవాడిలాగే వున్నావు.

ధన్యుడిని అని వెళ్ళిపోయాడు బాహుక.

మరునాడు పొద్దునే చర్చావేదిక ప్రారంభమైంది, బాహుక నిలబడే వున్నాడు, చేతులు కట్టుకున్నాడు.

చర్చ ప్రారంభంలో ప్రార్థన, బాహుకనే ప్రార్థన చేయమన్నాడు వరాన్.

బాహుక కళ్ళు మూసుకుని నమస్కారం చేస్తూ,

"వందే శంభు ముమాపతిం సురగురుం

వందే జగత్కారణం। వందే పన్నగ భూషణం

శశిధరం। వందే పశూనాం పతిం।

వందే సూర్యశశాంక వహ్నినయనం

వందే ముకుందప్రియం। వందే భక్తజనాంచ

వరదం। వందే శివం। శంకరం" అని చదివి కళ్ళు తెరిచాడు.

తీయని గొంతు, స్పష్టమైన వుచ్చారణ, రూపు చూస్తే యే ఆటవికుడో అనుకుంటారు, అందం చందం లేదు సంస్కారం లేని జుట్టు, గడ్డం మీసం, వంకరగా నిలబడ్డాడు, దొడ్డి కాళ్ళు, మొరుళ్ళు కట్టిన చేతులు, కాయలు కాసిన వేళ్ళు, మోచేతులు ముందుకున్నాయా అన్నట్లుంటాయి.

పండితులంతా సుఖాసీనులై వున్నారు. సన్మానం పొందబోయే పండితుడు నిశ్చలంగా, నిశితంగా బాహుక వంక చూశాడు, యేమీ తేల్చుకోలేకపోయినట్టు తల పంకించాడు, పెదిమ విరిచాడు, వంటవాడు, గుఱ్ఱపు పందెంలో పాల్గొనే వాడూ అలా చదవగలడా? ప్రభువలాగే చెప్పాడితన్ని గురించి అని తర్కించుకున్నాడు.

చర్చావేదిక అనేక విషయాలమీద మాట్లాడుతూ బాగున్నది, రాజకీయాలు సారస్వతం, సంగీతం మీదనించి మతం మీదికి వెళ్ళింది, చివరికి స్త్రీల హక్కులమీద చర్చ జరిగింది, స్త్రీలకు అన్ని రంగాలలో పనులు యిస్తూ, పురుషులతో సమాన

హక్కులిచ్చినా, పురుషులతో సమానం కాగలరా?

పండితులు తమ తమ అభిప్రాయాలు వెల్లడించారు. చివరి ప్రశ్న పండితుడు వేశాడు.

భార్యను వదిలేసి, ఆమె సగం చీర కప్పుకుని అర్ధరాత్రి చెప్పకుండా పోయి, కనపడని భర్తకోసం ఆ భార్య వేచి, వేసారిపోవాలా? మరో భర్తను యెన్నుకోవాలా? ఆ భార్యాభర్తల మధ్య అంతకుముందు అరమరికలు లేవు, పొరపొచ్చెములు లేవు, ఆ స్త్రీ యేమి చేయాలని మీ అభిప్రాయం? ఆమెకు సమానహక్కులు యివ్వదలిస్తే యే రూపంలో యిస్తే బాగుంటుంది?

అదేం ప్రశ్న, అలా యెవరన్నా చేస్తారా? భర్త చెప్పిపోవచ్చుగా, మంచివాడు కాడేమో, చీరలో సగం కప్పుకుపోయినాడంటే దరిద్రావస్థలో వున్నాడని అర్థం, యేమని చెప్పి పోతాడు? ఇలా తర్కించుకుంటూ యెవరూ సమాధానమివ్వలేదు.

బాహుక ఆ ప్రశ్న విన్నాడు, కళ్ళు పెద్దవైనై, ఆ పండితుడు తనను గుర్తించాడేమోనని తనను తాను చూసుకున్నాడు.

ఒక పండితుడు లేచి, ప్రశ్న వేసిన పండితుని అడిగాడు, యే దేశం మనది మహాశయా?

మాది విదర్భ, నేను నానారాజ సందర్శనం చేస్తు, గొప్ప కవులనూ, పండితులనూ తార్కికులనూ కలుసుకుందామని దేశాటనకి బయలుదేరాను, అలా అంటూ బాహుకనే చూచాడు.

విదర్భ అనే పేరు వినగానే బాహుక పండితుని వేపు చూశాడు, ఇద్దరి చూపులూ కలిశాయి.

బాహుక అపుకోలేక, వేదికమీదున్న వారెవరూ సమాధానం చెప్పలేదని గమనించి తానే చెప్పాడు.

పండితులకు నమస్కారం! ఒక విధంగా చూస్తే, స్త్రీకి పురుషునికన్న యెక్కువ సమర్థతా హక్కులే వున్నాయి, పరిశీలన చేస్తే పురుషుడే స్త్రీతో సమానం కాలేడు అని చెప్పచ్చు, శంభుడు త్రిపురసుందరిని ఆవాహనం చేసి, ఆరాధించి శక్తిమంతుడై, గొప్పవాడూ పూజనీయుడూ అయినాడు, శివుని విజయాలన్నిటికి శక్తే కారణం, త్రిమూర్తులు అనసూయాదేవిని వోడించలేక తామే వోడిపోయారు, నిష్ట స్త్రీకి కొన్ని నియమాలుంటాయి, నియమాలు సామాజికమైనవి కావు, వ్యక్తిగతమైనవి, ఉన్నతమైన వ్యక్తిత్వం గల స్త్రీ, భర్త యేమి చేశాడని అనుకోదు, వూహిస్తుంది, తాను యేమి చేయాలో తానే నిర్ణయించుకుంటుంది, మరో పురుషుని వరించాలనేది ఆమె యిష్టానిష్టాల మీద ఆధారపడి వుంటుంది, ఓరిమికి భూదేవిని చెపుతారు, అర్థమయిందనుకుంటాను, ఇంక వివరించలేను, మీరంతా పండితులు అని తలవంచుకున్నాడు.

అంతా హర్షించారు.

పండిత సన్మానం జరిగింది, విందూ జరిగింది.

ఘనంగా జరిగిన విందుకి యేర్పాట్లన్నీ బాహుకుడే చేశాడని పండితుడు తెలుసుకున్నాడు, నిషధదేశ వంటకాలు చాలా రుచిగా వున్నాయి, చాలా స్వల్పకాలంలో అమృతమంటి భోజనం ఆశ్చర్యం!

ఋతుపరాన్ చాలా సంతోషించాడు, తన వద్ద గొప్ప పండితుడు బాహుక వున్నాడని గర్వం కలిగింది.

## 8

విశ్రాంతిగా వున్నప్పుడు, వినోదం కోసం ఋతుపరాన్ బాహుకుని పిలిపించి, వినోద కార్యక్రమంలో పాల్గొనమన్నాడు, శతరంజ్ ఆడారు. పాచికలాడారు, పేకాట, జంపర్స్, అక్షర మాల.

బాహుకా అన్నీ బాగా ఆడి వినోదం, సంతోషం కలిగించావు, ఇది చూడు, ఒక విధంగా అది ఆహ్వాన పత్రిక అని అందించాడు.

విదర్భదేశంలో కోటీశ్వరుని పుత్రిక దమయంతి, ప్రతి సంవత్సరమూ అన్ని రంగాలలో పోటీలు జరిపి బహుమాన మివ్వ తీర్మానించారు, ఇది కొత్తగా ప్రారంభింపబడిన సంస్థ.

కవిత్వం, సంగీతం, చిత్రలేఖనం, జూదం, పాకశాస్త్రం, అందాల పోటీ, జంత్రీ వాయిద్యాల పోటీ, నాట్యం, నటన, నృత్యం, విలువిద్య, కారురాలీ, శిల్పం, జంతు ప్రదర్శన, వివిద పుష్పాల ప్రదర్శన, వస్త్ర ప్రదర్శన, వినోదం, విజ్ఞానం, అనుకరణ, యింద్రజాలం, పశుప్రదర్శన వుంటాయి, నిర్ణేత లుంటారు, వారికధిపతి దమయంతీదేవి.

వీటిలో పాల్గొనరావాలి, ప్రేక్షకులలాగా గూడా రావచ్చు. తమ నిర్ణేతలు మెచ్చినవారిలో ఒకరిని వరించే అధికారం దమ యంతీదేవి కున్నది. ఆమె భర్త జాడ తెలియలేదు, ఇట్టి సదవకాశం వుపయోగించుకొనగోరు దమయంతీదేవి.

బాహుకుడు తన ఆశ్చర్యాన్ని దాచి అన్నాడు.

యేమిటి సార్ యిబ్బంది? మీరు పాల్గొనచ్చు లేదా ప్రేక్షకునిలాగా వెళ్ళచ్చు.

8

అది నిజమే, కాని బాహుకా! వ్యవధానం లేదు, యెల్లుండే ప్రారంభోత్సవం, నాకు వెళ్ళాలనే వున్నది. అంతేగాక పాక శాస్త్రంలో నీకు బాగా ప్రవేశమున్నది, నువ్వూ పాల్గొనచ్చు. నీకు తప్పక మొదటి బహుమతి వస్తుంది, దైవం అనుకూలిస్తే దమయంతి నిన్నే వరించవచ్చు, యేమో చెప్పలేం, నువ్వ ఔషధసేవ మొదలెట్టాక చాలా బాగైనావు, నీకు బాగా అలంకారం చేస్తే, విలువైన బట్టలు కడితే నలుడనే భ్రమ కలగచ్చు, అని నవ్వి, నేనైతే నలుని చూడలేదనుకో, ఆయనను నా మిత్రులు పొగడుతుంటే వర్ణిస్తుంటే విన్నాను.

యేమని మీ మిత్రులు? యేమి చెప్పారు? కుతూహలం కలిగ్గి ప్రశ్నా ముఖమైంది బాహుకకి.

వర్ణిస్తూ నవ్వేడు, అదంతా నీకర్థంగాదులే అన్నాడు.

చెప్పరూ? మళ్ళా అడిగాడు బాహుక.

నీ యిష్టం, అగ్నిహోత్రావధానులుగారూ, వణి శర్మ గారూ, వరదాతల్వార్, శమనశర్మ, నీకు పరిచయస్తులా వార్లూ?

కాదు సార్.

మనం వెళ్దామా?

తప్పకుండా, నే తీసికెళ్తా సార్, మీ కోరిక తీర్చగలను అని హామీ యిచ్చాడు బాహుక.

నేను పాతవాహనాలన్నీ అమ్మేసి, సరికొత్త మోడల్‌నూతన వాహనం కొన్నాను. అది మూడులక్షల బంగారు నాణేలు గర్వంగా అన్నాడు వరాన్.

తెలుసు సార్, చూశాను గూడాను, నేను దాన్ని నాకు దాని యంత్రవిధానం తెలుసు.

యెలా తెలుసు.

మీ పుస్తక భాండాగారంలో రకరకాల వాహనాలు అనే వరుసలో వున్న గ్రంథాలు చిత్రాలు గూడా వున్నవి చదివాను, సరికొత్త పత్రికలు వాహనాలవి వున్నాయి.

అవాహనం కొనుక్కోమనే వాటిని పంపారు, నేనైతే అవేవీ చదవలేదు, చూడలేదు, నువప్పుడే చదివేశావూ బావుంది. మనం ఒక పని చేద్దాం, నేనవన్నీ చదవలేను, సమయమూ లేదు, నువ్వు నాకా వాహనం నడపటం దాని యంత్రవిధానం నేర్పు. దానికి బదులుగా నేను నీకు చిట్‌ఫండ్ నడపటం, గాంబ్లింగ్ హౌస్ నడపటం డైస్ దొర్లించటం అంటే అక్షవిద్య నేర్పుతాను వాటి ద్వారా గూడా నేను ధనార్జన చేశాను, వాటిల్లో మెళుకువలు తెలుసు, అన్యాయముండదు, మనం ముందుగా చేరగలమా బాహుకా! యెంత వేగంగా వెళ్ళగలదా వాహనం?

తప్పకుండా ముందే చేరగలం సార్, నూట యాభై మైళ్ళ వేగంతో తోలగలను.

ఋతుపరాన్ సంతోషించాడు.

ప్రయాణానికి సిద్ధం చేయి.

## 9

అందరికన్నా ముందు తామే వచ్చామని ఋతుపరాన్ తలచాడు, తమకిచ్చిన విడిది చాలా సౌకర్యంగా వున్నది, పిలవగానే పలికే సేవకుడున్నాడు, చిత్రమేమిటంటే తమ విడిదికి చిన్న పాకశాల వున్నది, అన్నీ ఆధునాతన పరికరాలూ, యంత్రాలు, తాజా పదార్థాలు.

తన యజమాని స్నానం చేసి, పూజ చేసుకుని వచ్చేప్పటికి, బాహుక అల్పాహారం పానీయం బల్లమీదుంచాడు, వారిద్దరి అల్పాహారం ముగియగానే సేవిక వచ్చి అన్నీ తీసి శుభ్రం చేసి కడిగి బోర్లించింది.

నాలుగు వీధులూ తిరిగి నగరం చూసొద్దామా? బాహుకా? పరాన్ అడిగాడు.

నగరవీధులు చాలా బాగా అలంకరించారు, యెటు వెళ్ళే గుర్తులూ పేరులూ దీపాలూ వున్నాయి, అంతేగాక అటుగా వెళ్తే యేమేమి చూడచ్చు, బొమ్మలు వేసివున్న పఠం వాహనం నిలిపేచోట స్తంభాలకి అతికించి వున్నది, పూల మొక్కలు, పూల తోరణాలు, స్వాగతం సుస్వాగతం అనే తళుకురేకు పూలతో అమర్చిన అక్షరాలు ఆర్చిలలాగా పెట్టారు, స్తంభాలకు అరటిపూవూ గెలా వున్న అరటిచెట్లు కట్టారు, కొన్నిటికి కొబ్బరి మట్టలు కట్టారు, దాహశాంతి కలిగించే యెంత దూరాన వున్నదీ, ఫలహారం కావాలా దగ్గరే సత్రం, వాహనంలో ఇంధనం పోయాలా? యిటే వెళ్ళాలి అని చిత్రం అవన్నీ చూస్తూ మెల్లిగా వెళ్ళారు, "మంగళమందిరం" అనే చిత్రం.

వివాహవేదిక, ముత్యాలసరాలతో హంసలతో వాటి ముక్కుల నుండి స్ఫటికాలచేరులు వేలాడేవేదిక అందంగా వున్నది. దాని పైన ఆర్చీలాగా, వధూ వరులచిత్రాలూ, లగ్నం, సూత్రధారణా, తలంబ్రాలవేడుకా, సన్నికల్లుతొక్కించటం, మట్టెలు పెట్టించటం, అంపకాలు చిత్రాలు మనోజ్ఞంగా వున్నాయి.

దాసీలు, సేవకులూ గుసగుసలాడుకున్నారు.

" వాళ్లు వచ్చేప్పటికి భోజనం వేళౌతుంది మనందేవిని చూసివద్దాం. " అన్నదోదాసి

" రండిపోదాం. " అని తీసికెళ్లాడు సేవకుడు,

వాళ్లనలుగురూ, నవ్వుతూ, ఆశ్చర్యం వెల్లడిస్తూ బాహుక అనే బండితోలేవాడు నిమిషంలో యెలా ఫలహారం చేసిందీ వర్ణించారు.

" మాకు కూడా ఆకుల్లో ఉంచి యిచ్చాడుదేవీ. యే యంత్రం యెలా పనిచేస్తుందీ అడగనేలేదు. అటకమీదుంచిన సంబారాలన్నీ అందుకుని గబగబా చేశాడు. ఇదితే అదితే అని యేమీ అడగలేదు. చేస్తుంటేనే ఘుమ ఘుమ లాడుతూ నోరూరిస్తై నేడిగానే యిచ్చాడు.

" రాత్రికి పిల్లలిద్దర్నీ వెంటపెట్టుకెళ్ళండి. మీపిల్లలల్లే సాదా దుస్తులేయాలి. అడిగితే మీ పిల్లలే అనాలి. " అన్నది దమయంతీదేవి.

" అలాగే దేవీ! " అని వెళ్లిపోయారు.

వీరునలుగురూ వచ్చేప్పటికి మధ్యాహ్నం ఒంటిగంటైంది. బాహుక తన యజమానికి వడ్డన చేస్తున్నాడు. వేడివేడి పదార్థాలూ మధ్యలో స్ఫటికపు పల్లెంలో మల్లెపూవులాంటి సన్న బియ్యపన్నం. దానిలోగంటా, కమ్మనినేయి, పరాన్ తింటున్నాడు.

చాలాచేశావు బాహుకా! వాళ్లు కొన్నిపదార్థాలుచేసి తెచ్చారా? అనడిగాడు యజమాని.

" లేదుసార్! వాళ్లింకారాలేదు. మరొక విడిదికి వంపబడ్డారేమో! " అంటున్నాడు.

వాహనం వున్నచోటికి వెళ్తే, వాహనం తుడవబడి మిల మిలా మెరుస్తున్నది.

" అప్పుడే యెవ్వడొచ్చి తుడిచాడో " అని నలుగురూ విడ్డూర పడ్డారు.

బాహుక తానుతిని అన్నిపాత్రలూ పదార్థాలతో సహా యిచ్చేశాడు. వాళ్లు ఆకులో పెట్టుకుతిన్నారు.

" యెన్నింటికి వచ్చారు విడిదికి? " అనడిగారు

పన్నెండింటికి. చూడటం చాలన్నాడు స్వామి. రివ్వున వచ్చేశాం. నవ్వుతూ చెప్పాడు బాహుక.

" దోవ తెలిసిందీ?

వీధుల పేర్లున్నాయిగా యెటువెళ్లాలీ చెప్పే సంకేతాలున్నాయి. ఇబ్బందిలేదే! అన్నాడు బాహుక.

విశ్రాంతి తీసుకుని, అల్పాహారం కానిచ్చి పానీయంతీసు కుని మళ్లానగర దర్శనానికి వెళ్లివచ్చారు.

ఈమాటు సేవకులూ దాసీలూ, వాహనం తుడుస్తూ అక్క డే వున్నారు. దాసీలు అన్నీ అందిస్తూ, విడిది శుభ్రంచేస్తూ పక్క దుప్పటిమారుస్తూ, తలగడా అమరుస్తు అక్కడేవున్నారు. వారి వెంటవచ్చిన అమ్మాయీ అబ్బాయీ, ఆరోగ్యంగా వుండి చనువుగా తిరిగారు. బాహుక వారిని ముద్దుచేశాడు. దగ్గరుండి భోజనం తినిపించాడు. నిద్రవేళవరకూ వినోదం కోసం కథ చెప్పాడు. విచారంమింగి నవ్వుతూనే చెప్పుకెళ్లాడు

" ఒకమ్మాయి పేరు గౌరి. ఒకబ్బాయిపేరు శివ. వాళ్ళి ద్దరూ ఒకరిని గురించి ఒకరువింటూ. " అంటున్నాడు.

"యెవరివల్ల వినేవారు? " అవడిగిందమ్మాయి.

" పరమహంస అని ఒక శివభక్తుడు చెప్తుంటే వినేవారు. ప్రేమ లేఖలు వ్రాసుకున్నారు. పెళ్లిచేసుకోవాలను కుంటు న్నారు. గౌరితండ్రి సంబంధాలు చూశాడు. పెళ్లిచూపులకు రమ్మని దారిబత్తెం పంపాడు.

చిత్రంగా విడిదిలో శివునికి నలుగురితో పరిచయమైంది వారు చాలా గొప్పవాళ్లు. మరో చిత్రమేమిటంటే, వారికీ శివు నికీ పోలికలు దగ్గర. వాళ్ళు నలుగురూ శివుని ఆడిగారు.

" శివా ! నువు ముందువెళ్ళి, మా నలుగురిలో యెవరి నైనా వరించమని గౌరితో చెప్పిరావాలి. పారితోషిక మిస్తాము

"యెలావెళ్లటం? గౌరి వీధిలో కనబడదుగా. అంతఃపురంలో స్త్రీలమధ్య వుంటుంది." అన్నాడు గానీ. 'నేనూపెళ్లి చూపులకే వచ్చాను.' అనలేదు శివ. అంటే గౌరినిచూడాలనే కోరిక శివునకు బలంగా వున్నదని అర్థం

"మేము నీకు స్త్రీ వేషం వేస్తాము. యెవ్వరూ గుర్తించలేరు. మేము చిత్రసీమలో పనిచేశాము. వేషధారణ బాగా నేర్చాం. అలంకారం చేయటమే మాపని. నీచేత ఒకఔషధం తాగిస్తాము. స్త్రీ కంఠధ్వని వచ్చేస్తుంది. అది చాలాసేపుండదు. తిరిగిరాగానే నీ గొంతు నీకొచ్చేస్తుంది. త్వరగావెళ్లి రావాలి." అని ప్రోత్సహించి స్త్రీ వేషం వేశారు శివునికి.

శివుడు కులుకుతూ వెళ్లాడు. అడ్డంకి లేకుండా సులభంగానే అంతఃపురంలో కెళ్లగలిగాడు. పేరంటాలు అనుకున్నారు దాసీలు. మెల్లిగా గౌరిపక్కనచేరి దౌత్యం చేసాడు శివ. కబుర్లాడుతూ ఆ నలుగురి గొప్పతనం చెప్పాడు.

వింటున్న గౌరి నవ్వింది. "యెవర్ని వరించాలో చెప్పేందుకు నువ్వెవరు? మగవాడు ఆడవేషం వేసినట్టున్నావు నీవయసూ్సు తక్కువే, వృద్ధమాతవేషం వేశావెందుకో. నీ గొంతుగూడా మగవాడి గొంతులాగా వున్నది. నువ్వు వేషగాడివా? స్త్రీఒకసారి మనసారా యెన్నుకుంటుంది. వరించినవానినివదిలేసి ముక్కూమొహం తెలియనివాడిని వరిస్తుంది? అందులో ధనమూ వైభవమూచెప్పి ఆశ పెడుతున్నావె, యెవరను కుంటున్నావు నన్ను. చపలచిత్త అనుకుంటున్నావా? దయచెయ్! నీ కూతుర్నో మనవరాల్నో ఆనలుగురిలో ఒకరికిచ్చేయి. లేదా వారికి మరొకసంబంధం చూపించు. చాతుర్య

ఘున్నదిగా. తెలుస్తూనే వున్నది, " అని కూర్చున్న చోటి నుంచి లేచపోయింది.

దాసీలు వృద్ధమాతను వీథిగుమ్మం అవతలకి సాగనంపారు.

శివరాగానే పరిచితులు వేషం తీసేశారు. మామూలు గొంతు వచ్చింది. చిన్నబోయిన ముఖంతో శివ తానునెరపిన దూత్యం విఫలమైందని చెప్పాడు. వాళ్ళు నొచ్చుకోలేదు.

" శివా ! చాలా ఔదార్యం చూపావు. పరవాలేదు. మా సంగతి మేం చూసుకుంటాంలే. విచారించకు పెళ్ళిచూపులకని కలిసి వెళదాం వస్తావా? " అన్నారు నవ్వుతూ.

" అలాగే "

అయిదుగురు సుఖాశీనులైనారు. వారి కిరుపైపులా యింకా వరులున్నారు.

గౌరిని తల్లీ, దాసీలూ నడిపించుకొచ్చి సోఫాలో కూచోబెట్టారు. కొంతసేపు హాస్యాలాడారు.

తల్లి అన్నది. "తలెత్తి చూడమ్మా గౌరీ ! వింతగా వున్నది. ఒకే పోలికలుగల, ఒకే దుస్తులు ధరించిన అయిదుగురు వరులున్నారు వరుసగా. పరిగాచూసి, వేడుకకి, "నిన్నే పెళ్లాడుతా " అని దండవేయాలి ఆ పాట లగ్ననిశ్చయం చేస్తారు పెద్దలు. పెద్దలు వేచివున్నారు. ఆలస్యం చేయరాదు. అని లేవదీసి వరమాల అందించింది.

తలొంచుకు లేచిన గౌరి తలెత్తి మెల్లిగా అందరిపాదాల వంకా చూసింది. తర్వాత తలతిప్పుతు కళ్ళు తిప్పుతూ అందరి మొహాలూ చూసింది. శివ మొహంమీద తీయని చిరునవ్వు వెలిసింది. ఆనవ్వు దూత్వం నెరపిన వృద్దమాత నవ్వులాగే వున్నది. అదే మొహం, అవేకళ్లు, గౌరి ఆ వరుని పాదాలవంక చూసింది. శివ వేషం తీసివేసి నప్పుడు, మట్టెలు తీసేయటం మరిచి పోయారు. కుడిపాదం రెండో వేలుకి మెరిసేమట్టె అలాగే వున్నది. ధైర్యంగా, వినయంగా మెల్లిగా, సిగ్గుపడు తూ వెళ్లి శివునిముందు నిలబడింది. శివుడు లేచాడు.

"నిన్నే పెళ్లాడుతా!" అని వరమాలవేసి వచ్చి, తల్లి గుండెల్లో మొహం దాచుకున్నది గౌరి అంతా లేచారు. వైభవంగా పెళ్లి జరిగింది. గౌరి శివునితో వెళ్ళిపోయింది." అని ముగించాడు.

అదంతా వింటున్న పిల్లలిద్దరూ అడిగారు.

"గౌరి యెక్కడికి వెళ్లింది?"

బాహుక అనాలోచితంగా, 'నిషధ' అన్నాడు. ఇదంతా దాసీలూ సేవకులూ విన్నారు.

"నిద్రవేళైంది తల్లీ! నిద్రకుబడు వడుతున్నావుబాబూ పోదాం రండి." అని తీసి కెళ్లారు.

## 10

పిల్లలు చెప్పగాసూ, దాసదాసీలవల్లా అంతా విన్నది దమయంతీ దేవి.

ఆహూతులంతా వచ్చారు. విడుదుల్లో దిగారు. అన్ని సౌకర్యాలూ వున్నాయని సంతోషించారు.

పోటీలు జరుగుతున్నాయి. ప్రథమ, ద్వితీయ. బహుమతు లందుకునే వారిపేర్లు ఒకఫలకం మీద బంగారం రంగులో వ్రాయిస్తున్నారు.

ఆనాడు నాటక పోటీలు, పౌరాణికం, చారిత్రికం, నేర పరిశోధన, జానపదగాథ ఐకమత్యం విలువా, కష్టసుఖాలూ దైవమున్నాడు అనే నాటికలు వేస్తున్నారు.

ఆరాత్రితొమ్మిదిన్నరకి రూట్‌పరాన్ నిర్మాతా దర్శకుడూ "శృంగార నైషధం" అనే అయిదంకాల నాటకం వేయిస్తున్నాడు. స్క్రిప్టు తానేరాసి దగ్గరుంచు కున్నాడు. ఒకటిన్నర గంటలో నాటకం సమాప్త మౌతుంది. వేదిక, తెరలు, దీపాలు, వాయిద్యగాళ్లు అన్నీ సిద్ధమైనై

సరీగ్గా ఆనాటికి, బాహుక, తానుచేసిన యోగాభ్యాసం వల్ల, తాను సేవించిన ఔషధ ప్రభావంవల్లా పరిపూర్ణ ఆరోగ్య వంతు డైనాడు. అజాను బాహువై నాడు. అందమైన మీస కట్టూ, గుండ్రని నునుపైన బుగ్గలు, అలంకారం చేశారు. అందంగా జుట్టు బుజాలవరకు కత్తిరించి పరిమళతైలం రాచిదువ్వారు.

హంస దూత్యమైంది. నల దమయంతులు ఒకరిని గురించి ఒకరు విని వలచు కున్నారు. దమయంతీ స్వయంవరం. నలదూత్యం ముగిసింది. నగర వర్ణన డాక్యుమెంటరీ

చూపారు, స్వయంవర వేదిక, చివరిసీను. అయిదుగురును వేషదారులు. దమయంతి సరస్వతిని ప్రార్థించి ఆమెదయతో నలుని గుర్తించింది. నలునిపాదాలు నేలకాని వుంటాయి. దమయంతి నలుని మెడలో వరమాల వేస్తున్నది. "దామూ" అంటూ లేచాడు ప్రకాశరావు. యెవరికీ వినపడలేదుగానీ, వరమాల వేయించు కోటానికి నలుడు లేచాడను కున్నారు. చప్పట్లు కొట్టారు.

"అవును. నేనే." అన్నది దమయంతి.

తెరలు కలిసి పోయాయి.

ఉత్తమ దర్శకునిగా రుతువరాన్ని మొదటి బహుమతి ఉత్తమ నటునిగా నలుని వేషం వేసిన ప్రకాశరావుకి మొదటి బహుమతి, బహుమతి నిర్ణేతలు నిర్ణయించారు. చాలాహుందాగా నిజమైన చక్రవర్తిలాగా కనిపించాడు.

## 11

దమయంతీ. ప్రకాశరావూ వుద్యోగం వెతుకుతూ వెళ్ళక్కర్లేదిప్పుడు. ప్రకాశరావే వుద్యోగాలిచ్చే స్తోమత సంపాయించాడు. పెట్టుబడికి కావాల్సిన ధనం తానే కష్టించి సంపాయించాడు. వ్యాపారం చేస్తున్నాడు. పందేలలో గెలిచాడు. రెష్టారెంట్లు నడపడంలో నిపుణుడైనాడు. మేనేజ్‌మెంట్ అభివృద్ధి చేసుకున్నాడు. ఆరువందల రకాల స్వదేశీ విదేశీ వంటకాలు నేర్పించాడు వంట వారికి.

పాకకళ అని గ్రంథం వెలువరించాడు. వేలల్లో అమ్ముడు పోయింది పుస్తకం, వర్ణచిత్రాలు కమర్షియల్‌వి తీయిస్తాడు. వాటిలో మసాలా వుండాలంటాడు. కలర్ లేబొరేటరీ ప్రారం భించాడు రికార్డ్ చేసుకునే స్టూడియో కట్టిస్తున్నాడు.

" భోజనశాల నడిపే వైవిధ్యం " అనే మరొక గ్రంథం విడుదల చేయబోతున్నాడు.

" మీకు నా శుభా కాంక్షలు. ఈ కానుక మీ యిద్దరికీ " అని మెరిసే తాళంచెవి అందించాడు పరాన్.

అది వారిద్దరూ నడపబోయే, సంగీత, నాటక అకాడమీ భవంతిది.

ఇద్దరూ కృతజ్ఞతలు తెలిపారు.

## 12

ప్రకాశరావు ప్లేన్ అందుకుని, రాజధానికి వెళ్లబోతూ, విమానాశ్రయంలో కుర్చీలో కూచునివున్నాడు. దినపత్రిక చదువుతున్నాడు. విమానం అరగంట ఆలస్యం, తొమ్మిదిన్న రకి వస్తుందని అనౌన్స్ చేశారు.

పేపర్ తొలగించి చూస్తే, యెదురుగా శశిధర్, చిక్కి పోయి నల్లబడి, గడ్డంమీసం పెరిగి విచారంగా వున్నాడు.

" గుర్తున్నానా ప్రకాష్! " అన్నాడు.

" శశిధర్! ఇలా అయిపోయి నావేం జబ్బుపడ్డావా ?" అని ఆదుర్దాగా అడుగుతూ లేచాడు ప్రకాశరావు.

"జబ్బగ్గాధు మిత్రమా" గ్రహచారం. జీవితమనే జూదంలో నువ్వు గెలిచావు. నేనుఓడాను. మిత్రుని నమ్మించి ద్రోహి నైనాను, దాని ఫలితమిది." అని నవ్వాడు.

"అలా ఆత్మనింద చేసుకోరాదు. ఆశాజీవికావాలి, గ్రహ గతి మారుతుంది, రా. కోలా తాగుదాం," అని పిలుచుకెళ్లాడు మిత్రుని.

కథా నిలయం
5235
శ్రీకాకుళం